విశాలాంధ్ర

శ్రీ పొట్టిశ్రీరాములు

నెల్లూరు జిల్లా

గురువారం 10 జూలై 2025. 4 పేజీలు



ప్రసన్న లాంటి చీడపురుగులను రాజకీయాల నుంచి తరిమేయండి

ఎమ్మెల్యే ప్రశాంత్ రెడ్డి

విశాలాంధ్ర -విడవలూరు: ప్రసన్న లాంటి చీడపురులను రాజకీయాలు ఉండే తరిమివేయాలని కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంత్ రెడ్డి పిలుపునిచ్చారు ఆమె గురువారం విడవలూరు మండలం వారిని దండిగుంటపాలెం గ్రామాల్లో పర్యటించారు అని ఆగ్రహం వ్యక్తం చేశారు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంత్ రెడ్డి సూపర్వాలంలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా వెళ్లే ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించారు ప్రజల యోగక్షేమాలు విచారిస్తూ దానికి సమస్యలు అడిగి తెలుసుకున్నారు సాంకేతిక సమస్యల కారణంగా తల్లికి వందనం తదితరుల కార్యక్రమాలు త్వరలో అన్ని మంచిగా జరుగుతాయని ఆమె ఈ సందర్భంగా తెలిపారు ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు శ్రీధర్ కమిటీ చైర్మన్ స్థానిక నాయకులు పాల్గొన్నారు

రొట్టెల పండుగ పరిస్థితులను

కెమెరాల ద్వారా పరిశీలించిన ఎస్పీ

విశాలాంధ్ర- బ్యూరో నెల్లూరు : రొట్టెల పండుగలో అతి ముఖ్యమైన ఘట్టమైన గంధమహోత్సవం పోలీసు బందోబస్త్ నిఘా నీడలో గురువారం అర్ధరాత్రి వైభవంగా ఎలాంటి అవాంచనీయ సంఘటనలకు తావులేకుండా నిర్వహణ. సహకరించిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు. వృద్ధులకు, దివ్యాంగులకు దర్గా దర్శనం రొట్టెల మార్పిడికి అన్ని విధాల సహకరిస్తూ వారికీ దర్శనాలు, రొట్టెల మార్పిడి సజావుగా జరిగేటట్లు సేవలు అందిస్తున్న నెల్లూరు పోలీసులు.నెల్లూరు నగరంలోని అన్ని రహదారులు బారాషాహీద్ దర్గా వైపే,దర్గా ప్రాంగణం, స్వర్ణాల చెరువు తీరం భక్త జన సంద్రంగా మారింది.బారాషాహీద్ దర్గా స్వర్ణాల చెరువులఅట్టహాసంగాజరుగుతూ, ప్రశాంతంగా కొనసాగిన మూడవ రోజు రొట్టెల పండుగ.బారాషాహీద్ దర్గా నందు ఏర్పాటు చేసిన కమాండ్ కంట్రోల్ రూమ్ కు అనుసంధానం చేసిన డ్రోన్, పి టీ జడ్ సీసీ టీవీ పుటేజి లను పరిశీలించి, బందోబస్త్ సిబ్బందికి సూచనలు చేసిన జిల్లా యస్పి.మొదటి రోజు 28, రెండవ రోజు 31, మూడవ రోజు 42 మంది తప్పిపోయిన చిన్నారులను తల్లిదండ్రుల వద్దకు చేర్చిన నెల్లూరు పోలీసులు.డ్రోన్ కెమెరాల నిఘా నీడలో బారాషాహీద్ దర్గా ప్రాంగణంపరిసరాలు సీసీఎస్ పోలీసులు నేడు ముగ్గురు పిక్ పాకెట్ సస్పెక్ట్ లను అదుపులోకి తీసుకున్నట్లు, నగదు, బట్టలతో ఉన్న మూడు బ్యాగ్ లను బాధితులకు అందజేయడం జరిగింది. పోలీసులకు ధన్యవాదాలు తెలిపిన బాధితులు.మూడవ రోజు సుమారు 7500 యాత్రికుల వాహనాలను ఎలాంటి ట్రాఫిక్ సమస్య లేకుండా పార్కింగ్ చేకున్నట్లు వెల్లడి.దర్గాలోనికి ప్రవేశం, నిష్క్రమ ప్రదేశాలలో బారికేడింగ్, ఘాట్ లో రొట్టెల మార్పిడి ప్రదేశాలను స్వయంగా వెళ్ళి సందర్శించి అధికారులకు పలు సూచనలు.టౌన్ పరిధిలో ట్రాఫిక్ కు ఇబ్బంది లేకుండా వాహనాలను నిర్దేశించిన ప్రదేశాలలో మాత్రమే పార్కింగ్ చేసి ట్రాఫిక్ పోలీసులకు సహకరించాలన్నారు.

స్వయం సహాయక సంఘాలను

డిజిటలైజేషన్ ప్రక్రియను వేగవంతం చేయాలి: కలెక్టర్

విశాలాంధ్ర- నెల్లూరు : జిల్లాలో స్వయం సహాయక సంఘాలను బలోపేతం చేసేందుకు గ్రూపుల డిజిటలైజేషన్ ప్రక్రియను వేగవంతం చేయాలని కలెక్టర్ ఆనంద్ అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్‌లోని డిఆర్డిఏ సమావేశ మందిరంలో వార్షిక రుణ జీవనోపాధి కార్యాచరణ ప్రణాళికపై కలెక్టర్ అధ్యక్షతన అవగాహన సదస్సు నిర్వహించారు.తొలుత స్వయం సహాయక సంఘాల డిజిటలైజేషన్ ప్రక్రియ, జీవనోపాధి కోసం కల్పిస్తున్న రుణ సౌకర్యాలు, అమలు చేస్తున్న సంక్షేమ పథకాల గురించి డిఆర్డిఏ పిడి నాగరాజకుమారి వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ స్వయం సహాయక సంఘాల డేటాను పక్కాగా డిజిటలైజేషన్ చేయాలని, రుణ చెల్లింపులను మెరుగుపరుస్తూ రుణ పరిమితిని పెంచి వారి జీవన ప్రమాణాలు పెంచేందుకు మైక్రో క్రెడిట్ ప్లాన్ ను సమర్ధవంతంగా అమలు చేయాలని సూచించారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న అనేక సంక్షేమ పథకాల గురించి అవగాహన కల్పిస్తూచిన్నచిన్న యూనిట్లు స్థాపించేందుకు సహకరించాలన్నారు.వ్యవసాయశాఖ, పశుసంవర్ధకశాఖ, మత్స్యశాఖ ఆధ్వర్యంలో రైతులు, మత్స్యకారులు, పాడి రైతులకు కిసాన్ క్రెడిట్ కార్డులను విరివిగా అందించి, సులభతరంగా బ్యాంకు రుణాలు పొందేందుకు కృషిచేయాలన్నారు. ప్రధానమంత్రి సూక్ష్మ ఆహార పరిశ్రమ క్రమబద్ధీకరణ పథకం ద్వారా రెడి టూ ఈట్, రెడీ టు కుక్ పరిశ్రమలను ప్రోత్సహించేందుకు పొదుపు గ్రూపుల మహిళలకు అవగాహన కల్పించాలన్నారు. క్షేత్రస్థాయిలో లబ్ధిదారులను గుర్తించి ఈ పథకం ద్వారా రుణాల మంజూరు చేయాలని అధికారులు, బ్యాంకర్లను కలెక్టర్ ఆదేశించారు.తొలుతడిఆర్డిఏ ప్రాంగణంలో లబ్ధిదారులకు సబ్సిడీపై కేటాయించిన పిండి మిల్లులు, చపాతీ తయారీ మిషన్లు, వ్యవసాయ యాంత్రికరణ పరికరాల యూనిట్ లను కలెక్టర్ పరిశీలించారు.ఈ సమావేశంలో డిఆర్డిఏ పిడి నాగరాజకుమారి, ఎల్‌డిఎం మణిశేఖర్, నాబార్డు డిడిఎం బాబు, వ్యవసాయ అధికారి సత్యవాణి, పశుసంవర్ధక జెడి రమేష్‌నాయక్, మత్స్యశాఖ అధికారి చాన్ బాష, జిల్లా ఉద్యానవనశాఖ అధికారి సుబ్బారెడ్డి, బ్యాంకర్లు, డిఆర్డిఏ సిబ్బంది పాల్గొన్నారు.

లేబర్ కోడ్స్ రద్దు చేయాలి

విశాలాంధ్ర-కావలి: కావలి దేశ వ్యాప్త సమ్మెలో భాగంగా లేబర్ కోడ్స్ రద్దు చేయాలని కనీస వేతనం సంక్షేమ సౌకర్యాలు అమలు చేయాలని సిపియస్ రద్దు ఉద్యోగ రక్షణ అర్యోగ భద్రత ప్రవేటికరణ ప్రపంచీకరణ పేరుతో ప్రభుత్వ అస్తులు కార్పొరేట్ లకు దోచి పెట్టే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేఖ విదానాలని నిరసిస్తూ ఏఐటియుసి సిఐటియుసి రైతు వ్యవసాయ ప్రజా సంఘుల ఆద్వర్యంలో కావలి బ్రిడ్జి సెంటర్ నుండి పొట్టి శ్రీరాములు విగ్రహం వరకు భారీ ప్రదర్శన ర్యాలీ నిర్వహించటం జరిగింది. ప్రభుత్వం రంగ సంస్థలను ప్రవేటికరణ అపాలని ఔట్ సోర్సింగ్ కార్మికులకు సంక్షేమ పధకాలు వర్తింపజేయాలని జాతీయ గ్రామీణ ఉపాదీ హామి పధకం పనిదినాలు 200 రోజులు కల్పించాలని ఉపాదీ హామి నిధులు పెంచాలని పని గంటల పెంపు నిర్ణయాన్ని ప్రభుత్వం వెనక్కితీసు కోవాలని పన్నెండు గంటల విధానాన్ని స్వష్టి పలికి ఎనిమిది గంటల పని విధానాన్ని యదతంగా కొనసాగించాలని సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని కనీస వేతనం ర్షు 26 వేలు అమలుజేయాలని నాలుగు లేబర్ కోడ్స్ రద్దు చేసి కార్మిక చట్టాలను పునరుద్ధరణ

2లో

స్వచ్ఛ ఆంధ్ర -స్వచ్ఛ దివస్ ఇలాగేనా...?

గ్రామాల్లో ఎక్కడ చూసినా చెత్తాచెదారాలే -కనుచూపులో కూడా కనపడని స్వచ్ఛత - ప్రకటనలకే పరిమితమైన ప్రభుత్వ కార్యక్రమాలు.

విశాలాంధ్ర -వలేటివారిపాలెం: ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో భాగంగా సోక్ పిట్స్ ప్రారంభించడం, చెత్త నుండి సంపద కేంద్రాలను ఉపయోగంలోకి తీసుకొని రావడం చేసినప్పటికీ, కొంత మంది అధికారులు, సిబ్బంది నిర్లక్ష్యంతో ప్రజలకు చేరకపోవడమే కాకుండా, ప్రభుత్వ లక్ష్యాలు నీరుకారుతున్నాయి. దీనిపై మండల స్థాయి, పైస్థాయి అధికారులు దృష్టి పెట్టవలసి ఉంది. అంతేకాకుండా ప్రతి శుక్రవారం ఫ్రైడే డ్రై డే వంటి కార్యక్రమాలు ఫొటోలకే పరిమితం కాకుండా, నూరుశాతం జరిగేలా చూసి, ఈ కార్యక్రమం ద్వారా ప్రజల్లో పరిశుభ్రతపై అవగాహన కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. వలేటివారిపాలెం మండలంలో ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమం కొంతమంది పంచాయతీ కార్యదర్శులకు అయిష్టంగా మారింది. ప్రభుత్వ ప్రజా కార్యక్రమాలపై నిర్లక్ష్యం వహించేలా, స్వచ్ఛ ఆంధ్ర- స్వచ్ఛ దివస్ కార్యక్రమానికి మంగళం పాడి గ్రామాలను చెత్త చెత్తగా మార్చి వేసి, ప్రజా ఆర్యోగ్యంతో అధికారులు, సిబ్బంది చెలగాట మాడటమే కాకుండా, ప్రజా ధనాన్ని వృధా చేస్తున్నారు. వలేటివారిపాలెం మండలం పోకూరు జాతీయ రహదారి ఆనుకొని ఉన్న హైస్కూల్ ప్రక్కన పరిసరాలు అధ్వాన్నంగా మారాయి. జాతీయ రహదారి వెంబడి రోజుల తరబడి ఉన్న చెత్తను తొలగించడం మరచిపోయారు. ఆటపాటలు మరియు విద్యను అభ్యసించే స్కూలు పక్కనే పంచాయతీ అధికారుల నిర్లక్ష్యం వల్ల చెత్త మరియు వ్యర్ధాలు నిల్వ ఉండటంతో దుర్గంధం వెదజల్లుతూ, అనేక రకాల రోగాలకు నిలయంగా అవి దర్శనమిస్తున్నాయి. ఇప్పటికైనా అధికారులు ప్రభుత్వం ఎంతో పరిష్టాత్మంగా చేపట్టిన ఈ బృహత్తర స్వచ్ఛ ఆంధ్ర -స్వచ్ఛ దివస్ కార్యక్రమంపై నిర్లక్ష్యం వహించకుండా, ప్రత్యేక దృష్టి పెట్టి దిగ్విజయం చేసి ప్రభుత్వ ఆశయానికి అనుగుణంగా అడుగులు వేయాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు. అదే విధంగా తమ సిబ్బందిపై విధినిర్వహణపై మండల స్థాయి అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించి, ప్రభుత్వ పథకాలు నూరుశాతం ప్రజలకు చేరువయ్యేలా దృష్టి కేంద్రీకరించాలని మండల ప్రజలు కోరుతున్నారు.

రేపు మండల ప్రజాపరిషత్ సర్వసభ్య సమావేశం:ఎంపిడిఓ

విశాలాంధ్ర :-రాపూరు : రాపూరు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మండల ప్రజా పరిషత్ సాధారణ సర్వసభ్య సమావేశము గురువా రం ఉదయం 11.గంటలకు రాపూరు మండల ప్రజా పరిషత్ సమావేశ మందిరము లో జరుగునని మండల పరిషత్ అభివృద్ధి అధికారిణి భవాని తెలిపారు. ఈ సందర్భంగా భవాని తగలియజెస్తూ రాపూరు మండల ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశమును ఈనెల 10 తేది గురువారము ఉదయం 11.00 గంటలకు మండల ప్రజా పరిషత్ అధ్యక్షుల వారి అధ్యక్షతన జరుగు సమావేశం నకు అందరు మండల పరిషత్ ప్రాదేశిక నియోజక వర్గ సభ్యులు, అందరు గ్రామ సర్పం చులు మరియు మండల స్థాయి అధికారులు తప్పనిసరిగా హాజరు కావలసినదిగా ఎంపిడిఓ భవాని తెలిపారు.

రైతు సేవా కేంద్రం నందు పొలం పిలుస్తుంది

విశాలాంధ్ర -మనుబోలు : మనుబోలు రైతు సేవా కేంద్రం నందు పోలం పిలుస్తుంది కార్యక్రమం బుధవారం వ్యవసాయ అధికారి వెంకట కృష్ణ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు పచ్చి రొట్టె విత్తనాలు 50% సబ్సిడీ మరియు మట్టి పరీక్ష శాంపిల్స్ గురించి వివరించారు. పచ్చిరొట్టె విత్తనాలు ముందుగా రైతు సేవ కేంద్రం నందు రిజిస్ట్రేషన్ చేసుకొని నాన్ సబ్సిడీ చెల్లించిన తర్వాత ఏపీ సీడ్స్ వారు విత్తనాలు సరఫరా చేస్తారని తెలిపారు. మనుబోలు మండలంలో 5957 మంది రైతులకు అర్హులుగా గుర్తించడం జరిగింది. వీరికి మూడు విడతలుగా ఇరవై వేల రూపాయలు రాష్ట్ర ప్రభుత్వం 14000వేలు, కేంద్ర ప్రభుత్వం 6000 చొప్పున రైతులకు పెట్టుబడి సహాయం కింద ఇవ్వడం జరుగుతుంది అన్నారు. ఇంకా అన్నదాత సుఖీభవ అర్హులై లిస్టులో లేని రైతులకు ఈనెల 13వ తేదీ చివరి తేదీన నిర్ణయించబడింది సమీపంలోని రైతు సేవా కేంద్రం వద్దకు వెళ్లి మీ యొక్క పేరును నమోదు చేసుకోవలసిందిగా రైతులకు మండల వ్యవసాయ అధికారి తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మనుబోలు వ్యవసాయ నాయకురాలు సిహెచ్. తేజస్విని మరియు రైతులు పాల్గొన్నారు.

పంచాయతీ పురోగతి శిక్షణ కార్యక్రమం

విశాలాంధ్ర-కలువాయి : కలువాయి మండల ప్రజా పరిషత్ కార్యాలయం నందు బుధవారం పంచాయతీల పురోగతి సూచిక 2.0 కి సంబంధించి మండల స్థాయి అధికారులకు, పంచాయతీ కార్యదర్శులకు, డిజిటల్ అసిస్టెంట్ లకు, ఇంజనీరింగ్ అసిస్టెంట్స్, ఏఎన్ఎంలకు ఒక్కరోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. గ్రామ స్థాయిలో సుస్థిర అభివృద్ధి లక్ష్యాలను సాధించేందుకు అన్ని డిపార్ట్మెంట్ లకు సంబం ధించిన సమాచారం గ్రామ పంచాయతీ స్థాయిలో సైట్ నందు జూలై 15 వ తేది లోపు డేటా ఎంట్రీ పూర్తి చేసి ఎంపిడిఓ లాగిన్ నకు పంపవలెను అని, గ్రామ స్థాయిలో డిపార్ట్మెంట్ వారిగా సమా చారం సేకరించి ఖచ్చితమైన సమాచారం అప్డేట్ చేయవల సిందిగా తెలియజేశారు. ఈ కార్యక్రమం నందు ఇంచార్జ్ ఉప మండల పరిషత్ అభివృద్ధి అధికారి జి. వి రమేష్ బాబు, సీనియర్ అసిస్టెంట్ రమేష్ బాబు, మాస్టర్ ట్రైనర్లు ఎస్ నరేంద్ర, కే. శ్రీనివాసులు, పంచాయతీ కార్యదర్శులు, డిజిటల్ అసిస్టెంట్స్, ఏఎన్ఎంలు, ఇంజనీరింగ్ అసిస్టెం ట్స్లు, హాజరు అయ్యారు.

పంచాయితీలను అభివృద్ధి చేస్తున్న కూటమి ప్రభుత్వం

విశాలాంధ్ర -ముత్తుకూరు: గతంలో ఎన్నడు లేని విధంగా కూటమి ప్రభుత్వం పంచాయ తీలను అభివృద్ధి చేస్తుందని జనసేన సర్వేపల్లి నియోజకవర్గం సమన్వయకర్త బొబ్బేపల్లి సురేష్ నాయుడు తెలిపారు.బుధవారం ముత్తుకూరు మండలం బ్రహ్మదేవం గ్రామపంచాయతీ పరిధిలోని లింగాయపాలెం నందు పారిశుధ్యం పనులను నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూపంచాయతీరాజ్ శాఖ మంత్రి డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ గారి ఆదేశాల మేరకు గ్రామపంచాయతీలు అనేక అభివృద్ధి పనులు చేపట్టడంలో కూటమి ప్రభుత్వం ఎపుడు కూడా ముందుంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సందూరి, శ్రీహరి ముత్తుకూరు మండల సీనియర్ నాయకులు రహీం, బోలా అశోక్, దగోలు సుమన్, చిన్న ,కావాలి మస్తాన్, పల్లాల శీను,తెలుగుదేశం పార్టీ నాయకులు విష్ణువర్ధన్ రావు, పల్లాల కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవిస్తే చర్యలు: ఎస్సై

విశాలాంధ్ర -కలువాయి : బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవిస్తే చర్యలు తప్పవని కలువ ఎస్సై కోటయ్య తెలిపారు. బుధవారం రోజు ఆపరేషన్ సేఫ్ జోన్ క్యాంపస్ ప్రోగ్రాం నిర్వహించారు ఆయన పలు కూల్ డ్రింక్ షాపులను , కార్ స్టాండ్ ప్రాంతాలను తమ సిబ్బందితో కలిసి పరిశీలించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేవాలయాలు, స్కూళ్ల మరియు పబ్లిక్ ప్రాంతాలలో బహిరంగంగా మద్యం సేవిస్తే చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్టేషన్ సిబ్బంది పురుషోత్తం, సునీల్ రాజా, అలీ,పాల్గొన్నారు.

మాదిగల అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉంది: మాదిగ కార్పొరేషన్ చైర్మన్

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: మాదిగల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉన్నదని దానికోసం కోసం రాష్ట్ర బడ్జెట్లో 40 వేల కోట్లు కేటాయించడం జరిగిందని మాదిగ కార్పొరేషన్ చైర్మన్ ఉండవల్లి శ్రీదేవి అన్నారు. బుధవారం స్థానిక రహదారులు భవనాల అతిథి గృహంలో పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మాదిగల అభివృద్ధి రాష్ట్ర ప్రభుత్వం 51 కోట్లు మంజూరు చేసిందని అదేవిధంగా జిల్లాలో 89 షాపింగ్ గాను55 షాపింగ్ కాంప్లెక్స్ లుపని చేస్తున్నాయని మిగతా 27 షాపింగ్ కాంప్లెక్స్ ల అభివృద్ధికి నిధులు మంజూరు చేయడం జరిగిందన్నారు. దళితులను అన్ని రకాల ఆదుకోవడంలో భాగంగా డ్రైవర్లను కారు ఓనర్లుగా చేసే విధంగా ఇన్నోవా కార్లు ఎస్సీ కార్పొరేషన్ ద్వారా సబ్సిడీతో గతంలో మంజూరు చేయడం జరిగిందని అదేవిధంగా విదేశీ విద్యను ప్రారంభించడం జరిగిందన్నారు. గత ప్రభుత్వం వీటన్నిటినీ కనుమరుగు చేసిందన్నారు. దళితుల భూమిని కూడా బలవంతంగా లాక్కోవడం జరిగిందన్నారు. తమ నియోజకవర్గమైన తాడికొండలో 30 శాతం మంది దళితులు ఉన్నారని 70 శాతం మంది ఇతరులు ఉన్నారన్నారు. అమరావతి రాజధాని అభివృద్ధి రాష్ట్రానికి ఎంతో అవసరమని తద్వారా ఎన్డీఏ కూటమి ఐదు లక్షల కోట్ల పెట్టుబడి పెట్టడంతో పాటు నిరుద్యోగులకు ఉపాధి కల్పించే విధంగా చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. దళితులపై అక్రమ కేసులు పెట్టడం జరిగిందని ఆమె తెలిపారు. గతంలో దళిత వాడల అభివృద్ధిని సగానికి సగానికి కోత కోయడం జరిగిందన్నారు.2014వ సంవత్సరం తర్వాత ఉన్నత విద్యలను అభ్యసించడానికి ప్రోత్సాహం లభించలేదన్నారు.17 మెడికల్ కాలేజీలలో 540 సీట్లను కోల్పోవడం జరిగిందన్నారు. దళితుల అభ్యున్నతికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆమె తెలిపారు. ఎన్నో ఉద్యమాలు జరిగాయని ఆమె తెలిపారు. దళితులకు విద్య ఉపాధి అవకాశాలు రావాలని ఆమె అన్నారు. బుధవారం నెల్లూరు జిల్లా పర్యటనలో భాగంగా ఎస్సీ ఆఫీసులో క్షేత్రస్థాయిలో పరిశీలించడం జరిగిందన్నారు. స్వాతంత్రం వచ్చిన తర్వాత 30 సంవత్సరాల వరకు దళితుల అభ్యున్నతి కొరకు పాటుబడిన వారు లేరని 1982వ సంవత్సరం తర్వాత అప్పటి ప్రభుత్వం ఆధ్వర్యంలో అభివృద్ధి జరిగిందన్నారు. మాదిగల అభ్యున్నతికి కార్పొరేషన్ ఏర్పాటు చేసిన ఏకైక రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రమని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ కార్పొరేషన్ ఇన్చార్జి అధికారి శ్రీనివాసరావు పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఆవుల ఉత్తర క్రియలో పాల్గొన్న పూజిత

విశాలాంధ్ర-మనుబోలు: సర్వేపల్లి నియోజకవర్గం, మనుబోలు మండలం, వెంకన్న పాళెం గ్రామానికి చెందిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయ కులు ఆవుల మనోహర్ రెడ్డి తండ్రి ఆవుల శ్రీనివాసులురెడ్డి ఉత్తర క్రియలో పాల్గొని, శ్రీనివా సులు రెడ్డి చిత్రపటానికి మాజీ మంత్రి మరియు ఉమ్మడి నెల్లూరు జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు కాకాణి గోవర్ధన్ రెడ్డి కుమార్తె కాకాణి పూజితమ్మ నివాళులర్పించారు. ఆమె వెంట భాస్కర్ గౌడ్, కడివేటి చంద్రశేఖర్ రెడ్డి, సాయి మోహన్ రెడ్డి, గోప రెడ్డి, గుండాల ఆదినారాయణ, దువ్వూరు సుధాకర్ రెడ్డి, ఉన్నారు.

పేదల సంక్షేమం కూటమి ప్రభుత్వ లక్ష్యం

విశాలాంధ్ర- వలేటివారి పాలెం: పేదల సంక్షేమం అభివృద్ధి ఎన్డీఏ కూటమి ప్రభుత్వలక్ష్యమని మాలకొండ ట్రస్ట్ బోర్డు మాజీ చైర్మన్ చెరువుపల్లి మాల్యాద్రి అన్నారు. బుధవారం వలేటివారిపాలెం మండలంలోని చుండి గ్రామంలో సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మరియుకందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు ఆదేశాలతో పార్టీ నాయకులు, కార్యకర్తలు బుధవారం చుండి గ్రామంలో బూత్ నెంబర్ 10లో సంవత్సరం పాలన యొక్క పనితీరు గురించి వివరించి ప్రజాభిప్రాయం సేకరించి నమోదు చేయడం జరిగింది. నియోజకవర్గంలో ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు సారథ్యంలో అమలు చేసిన అభివృద్ధి సంక్షేమ కార్యక్ర మాలను ఇంటింటికి వెళ్లి ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు చెరువుపల్లి సాంబయ్య, గ్రామ పార్టీ అధ్యక్షులు చొప్పర రాఘవులు, పార్టీ నాయ కులు చెరువుపల్లి సాంబ య్య, బొమ్మినేని మాదవరావు, బొమ్మినేని రమేష్,చుండి మాల్యాద్రి, బొమ్మినేని అంకయ్య, చెరువుపల్లి మల్లికార్జు న రావు, చెరువుపల్లి అశోక్, మీనుగ మాల్యాద్రి, జల్లి మధు పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు..

లేబర్ కోడ్స్ రద్దు చేయాలి

(మొదటి పేజి తరువాయి) చేయాలని ముఠ రవాణా కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమనికి సిపిఐ జిల్లా దామా అంకయ్య ఏఐటియుసి జిల్లా జాయింట్ సెక్రటరీ సిహెచ్ రాజగోపాల్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు దమ్ము దర్గాబాబు మున్సిపల్ వర్క్స్ య్యూనియన్ అధ్యక్ష కార్యదర్శి రాష్ట్రకార్యవర్గ సభ్యుడు వెంకటేశ్వర్లు అదినారయణ మల్లి అంకయ్య సిఐటియుసి జిల్లా ఉపాధ్యక్షులు అధ్యక్షులు రెహనా బేగం పి పెంచలయ్య సిపిఐ ఎంఎల్ జిల్లా లక్ష్మి రెడ్డి స్త్రీ శక్తి మహిళానాయకురాలు శ్యామల తదితరులు పాల్గొన్నారు .

నగరంలో కదంతొక్కిన కార్మికులు

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు : అఖిల భారత కార్మిక సంఘాల ఆధ్వర్యంలో జరిగిన సమ్మెలో భాగంగా బుధవారం నెల్లూరు నగరంలో కార్మికులు కదం తొక్కారు లేబర్ కోడ్స్ రద్దు చేయాలని, పాత కార్మిక చట్టాలను పునరుద్ధరించాలని డిమాండ్ చేస్తూ కార్మికులు పెద్ద సంఖ్యలో సమ్మెలో పాల్గొన్నారు. ఏబీఎం కాంపౌండ్ నుండి ర్యాలీ ప్రారంభమైసుందరయ్య విగ్రహం, ఏసీ బొమ్మ, ట్రంక్ రోడ్, గాంధీ బొమ్మ, వి.ఆర్.సి సెంటర్ మీదుగా మద్రాస్ బస్టాండ్ వరకు కొనసాగిన ర్యాలీతో నెల్లూరు నగరం ఎరుపెక్కింది. ఈ సందర్భంగా మద్రాస్ బస్టాండ్ వద్ద సిఐటియు నెల్లూరు నగర కార్యదర్శి జి నాగేశ్వర రావు అధ్యక్షత జరిగిన సభలో సిఐటియుజిల్లా కార్యదర్శి కే అజయ్ కుమార్,ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి శంకర్ కిషోర్,ఐ.ఎఫ్.టి.యు జిల్లా నాయకులు సిఎస్సాగర్,ఏఐఎఫ్టియు (న్యూ)నాయకులు యానాదయ్య, వైయస్సార్.టి.యు నాయకులు జయ కుమార్ రెడ్డి లుమాట్లాడుతూ ప్రభుత్వ విధానాలపై కార్మికులలో అసంతృప్తి పేరుకుపోయిందనిఅన్నారు. ఈ కార్యక్ర మంలో రైతుసంఘం జిల్లా అధ్యక్షులు షాన్వాజ్, ఏఐటీ యూసీ నాయకులు ఆంజనేయులు,రామదాసు, సిఐటియు జిల్లా అధ్యక్షులు టీవీవి ప్రసాద్, కొండా ప్రసాద్, కే.పెంచల నరసయ్య, కత్తి శ్రీనివాసులు, ఆర్ శ్రీనివాసులు, పి సూర్య నారాయణ, ఐఎన్టియు సి జిల్లా నాయకులు మల్లికార్జున రెడ్డి ఐఎఫ్.టి.యు నాయకులు రాంబాబు,స్త్రైలో శ్రీనివాసులురైతు కూలీసంఘం జిల్లా కార్యదర్శి సునీత, ఆశ వర్కర్స్ యూనియన్ జిల్లా నాయకురాలు అన్నపూర్ణమ్మ లతోపాటు మెడికల్ రిప్రజెం టేటివ్స్ యూనియన్, మున్సిపల్ వర్కర్స్ యూనియన్,ముఠా వర్కర్స్ యూనియన్,చెక్కరిక్షా వర్కర్స్ యూనియన్, నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున నిరసన ర్యాలీలో పాల్గొన్నారు.

NOTICE

IN THE COURT OF THE CIVIL JUDGE (SENIOR DIVISION) :: GURAZALA

I.P No: 8 / 2020

BETWEEN :

Konakandla Malleswara Rao@ Kasi Rama Rao and another .....Petitioners

And

Yekkala Mohan Rao & Others ...Respondents

To,

R-106: Davidisetty Nandu, S/o.Swamy, R/o.12-58-35, Ramya Jewelers, G.T.Road, Nellore Town.

పై నెంబరు ఐ.పి.లోని పిటీషనరు తనను ఇన్ సాల్వెంటుగా డిక్లేర్ చేయుమని దాఖలు చేసిన పిటీషనులో 106వ రెస్పాండెంటు అయిన మీకు పై కోర్టు వారి నుండి నోటీసులు పంపించినను ముట్ట నందున మీకు నోటీసులు ఈ పేపరు ప్రకటన ద్వారా తెలియ జేయమని శ్రీ కోర్టు వారు **ది.30-07-2025**కి వాయిదా వేసి నారు. కావున వాయిదా రోజు **ఉ.గం.10-30ని.**లకు పై కోర్టు వారి యెదుట మీరుహాజరై మీకుగల అక్షేపణలు తెలుపుకొన గలరు.లేనిచో మీ పరోక్షంగా విచారించి తీర్మానించబడును.

వాయిదా తేది.30-07-2025

G. GNANESWAR, B. GNANA SUNDARY,
Advocates for Petitioners, Gurazala

అంగన్‌వాడీలకు కనీస వేతన చట్టం అమలు చేయాలి

విశాలాంధ్ర- బిట్రగుంట : చాలీచాలనిజీతాలతో,వెట్టిచాకిరి చేస్తున్న అంగన వాడి కార్యకర్తలకు కనీసవేతన చట్టం అమలు చేసి కనీస వేతనం 26వేలు ఇవ్వాలని, లేదంటే ప్రభుత్వ సంక్షేమ పథకాలు తమకు వర్తింప చేయాలని, బోగోలు మండలం అంగన వాడివర్కర్స్ అండ్ హెల్పర్స్ సంఘం నాయకురాలు కామ్రేడ్ పెంచలమ్మ డిమాండ్ చేశారు. తాసిల్దార్ ఎంపీడీవోలకు 11డిమాండ్లతో కూడిన వినతి పత్రాలు సమర్పించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ, వినతి పత్రంలోని డిమాండ్ల సాధన కు అసంఘటిత కార్మికులంతా ఏకమై పోరాటం చేయాల్సిన అవసరం ఉందన్నారు. పై కార్యక్రమంలో సిపిఎం నాయకులు తుమ్మల వెంకయ్య, చల్లనరహరి, అంగన్వాడి నాయకులు సునీత, రజిత,ఆశాలనాయకురాలు దయామణి, హమాలీల నాయకుడు మల్లికార్జున, బత్తల రవిచంద్ర, ఎస్.కెబాదుల్లా, కాలేషా ఇజ్రాయిల్ పాల్గొన్నారు.

కేంద్రం తెచ్చిన నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలి

విశాలాంధ్ర- రాపూరు : కేంద్ర ప్రభు త్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతి రేక విధానాలను నిరసిస్తూ, కార్మికు లకు తీవ్ర నష్టం కలిగించే 4లేబర్ కోడ్ లను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ దేశ వ్యాప్తంగా సార్వత్రిక సమ్మె లో భాగంగా బుధవారం రాపూరులో అంగన్వాడి వర్కర్స్ మరియు హెల్పర్ యూనియన్ ఆధ్వర్యంలో లేబర్ కోర్టు రద్దు, అంగన్వాడీలకు కనీస వేతనాలు, మినీ సెంటర్లను మెయిన్ సెంటర్లు గా మారుస్తూ జీఓ కై సమ్మెలో భా గంగా మండల తాహిసిల్దార్ కార్యా లయం వరకు ర్యాలీ నిర్వహించి. డిప్యూటీ తహసిల్దార్‌కి వినతి పత్రం అందజేసారు. సైదా పురం మం దలం కేంద్రంలో ఐ ఎఫ్ టి యు ఉమ్మడి నెల్లూరు జిల్లా కార్యాల యం నుండి సైదాపురం మండల కేంద్ర పుర వీధుల్లో ఐ ఫ్ టి యు ఉమ్మడి నెల్లూరు జిల్లా గౌరవ అధ్యక్షులు డి పి పోలయ్య ఆధ్వర్యంలో ర్యాలీ జరిగింది. ఈ కార్యక్రమంలో ఐఎఫ్‌టియు జిల్లా నాయకులు కె చెంగల్ రావు, నాయకులు బి. నవ కోటి,డి.శ్రీనివాసులు, ప్రగతి శీల భవ న నిర్మాణ కార్మిక సంఘం నాయకులు పి వెంకట రమణయ్య, డి.వెంక టేశ్వర్లు, రత్నయ్య లు పాల్గొన్నారు.

రైతులు సుఖీభవ పథకానికి దరఖాస్తు చేసుకోవాలి: ఏఓ

విశాలాంధ్ర- కలువాయి : కలువాయి మండలంలోని 21 గ్రామాలకు సంబంధించి అన్నదాత సుఖీభవ పథకం ద్వారా 5658 రైతులు బుధవారం రోజు వరకు అర్హత పొంది ఉన్నారని రైతు సేవ కేంద్రంలోని విలేజ్ అగ్రికల్ అగ్రికల్చర్ అసిస్టెంట్ లాగిన్ లో గ్రీవెన్స్ ఆప్షన్ ఇచ్చి ఉన్నారు. అర్హత కలిగిన ప్రతి రైతుకు సంవత్సరానికి మూడు విడతల్లో 20000 రైతు అకౌంట్ కి జమ చేయడం జరుగుతుంది. రైతుకు భూమి ఉండి అన్నదాత సుఖీభవలో పేరు లేని వారు ఉంటే దగ్గర్లో ఉన్న రైతు సేవ కేంద్రానికి వెళ్లి వివిఎ లాగిన్‌లో గ్రీవెన్స్‌లో వారి పొలం ఆధారు డేటా ఇచ్చి అన్నదాత సుఖీభవ పోర్టల్‌లో చేయించుకోవాలని జూలై 13 వ తేదీలోగా గ్రీవెన్స్ లో ఎక్కించుకున్న వారికి మాత్రమే అన్నదాత సుఖీభవ పొందే అవకాశం ఉన్నట్లుఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వ్యవసాయ అధికారి చల్లా కళారాణి తెలిపారు.

లేబర్ కోడ్స్ రద్దు చేసి డిమాండ్లను నెరవేర్చాలి: సిఐటియు

విశాలాంధ్ర- కలువాయి :దేశవ్యాప్తంగా జరిగే సర్వత్రిక సమ్మెలో భాగంగా కలువాయి మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యక్రమం ఎదుట అంగన్వాడీ టీచర్లు, ఆయాలు, ఆశ వర్కర్లు మా డిమాండ్లను నెరవేర్చాలంటూ నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా మా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని తహసీల్దార్ శ్యామ సుందర రాజకి వినతిపత్రం అందచేశారు. అనంతరం అంగన్వాడీల వెల్ఫేర్ యూనియన్ మండల కన్వీనర్ లక్ష్మీ మీడియాతో మాట్లాడుతూ ఉద్యోగ భద్రత,కనీస వేతనాలు ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల అధ్యక్షుడు కోడి కూతల ఓబులేసు,ఆశ వర్కర్స్ యూనియన్ మండల కన్వీనర్ అల్లంపాటి లక్ష్మీ, మిడ్డే మిల్స్ మండల అధ్యక్షురాలు సౌజన్యమ్మ, పోస్టల్ డిపార్ట్మెంట్ యూనియన్ నాయకులు పెంచలయ్య, రహ్మతుల్లా, ఆశలు, అంగన్వాడీ టీచర్లు, ఆయాలు పాల్గొన్నారు.

కరేడు రైతుల అభిష్టానికి భిన్నంగా బలవంతపు భూసేకరణ ఆపాలి

బాబు షూరిటి మోసం గ్యారంటీ కార్యక్రమంలో బుర్రా మధుసూదన్ యాదవ్ పిలుపు

విశాలాంధ్ర- కందుకూరు : కందుకూరు నియోజకవర్గం కూటమి ప్రభుత్వ పాలనలో మద్యం బెల్ట్ షాపులు కల్తీ మందుల తయారీకి కేంద్రంగా మారిందని, రేషన్ మాఫియా, ఇసుక దందాకు అడ్డాగా మారిందని ఆరోపించారు. కందుకూరు రేషన్ మాఫియాలో స్థానిక ఎమ్మెల్యేకు వాటా ఉందని, నియోజకవర్గంలో జరిగే ప్రతి పనికి కప్పం కట్టమని హుకుం జారీ చేస్తున్నారని విమర్శించారు. స్థానిక ఎస్వీఎస్ కళ్యాణ మండపంలో జరిగిన బాబు షూరిటీ మోసం గ్యారంటీ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన మాజీ శాసనసభ్యులు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బుర్రా మధుసూదన్ యాదవ్ మాట్లాడుతూ కరేడు రైతులను వారి అభిప్రాయాలను గౌరవిం కుండా బలవంతంగా భూములు సేకరణ చేయడం సమంజసం కాదని రైతుల అవిష్టానికి భిన్నంగా వ్యవహరించరాదని అన్నారు. కరేడు రైతుల భూమి పోరాటానికి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సంపూర్ణ మద్దతు తెలియజేస్తుందని తెలిపారు. రాష్ట్రంలో జరుగుతున్న అవినీతి పాలనకు అధికారులు సహకరిస్తున్నారని కూటమి ప్రభుత్వం శాశ్వ తంగా ఉంటుందని భ్రమలో బతుకుతున్నారని అవినీతి పరిపాలనకు అధికారులు సహకరిస్తే భవిష్యత్తులో తగిన పరిణామాలు ఎదుర్కో వాల్సి వస్తుందని హెచ్చరించారు. వైసీపీ నాయకులు,కార్యకర్తల మీద అక్రమ కేసులు బనాయించి పొలిటిక్స్ డైవర్ట్ చేసి బతకాలని కూటమి ప్రభుత్వం చూస్తుందని ఎల్లకాలం డైవర్ట్ పాలిటిక్స్ చెల్లవని తీవ్రంగా విమర్శించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన నెల్లూరు పార్లమెంటు పరిశీలకులు జంకె వెంకటరెడ్డి మాట్లాడుతూ జగన్ అంటే ఒక నమ్మకం అని ఇచ్చిన మాటకు కట్టుబడి ప్రజా పరిపాలన సాగించిన ఏకైక ముఖ్యమంత్రి అని అన్నారు. జగన్ మాట ఇస్తే మడిమ తిప్పకుండా ప్రతి సంక్షేమ పథకాన్ని పేదల ముంగిటకు చేర్చి రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపారని అన్నారు. ఈ కార్యక్రమానికి నియోజకవర్గ నలుమూలల నుండి వైసిపి నాయకులు,కార్యకర్తలు భారీ సంఖ్యలో తరలివచ్చారు. ఈ సందర్భంగా బాబు షూరిటి మోసం గ్యారంటీ క్యూఆర్ కోడ్ను ఆవిష్కరించి అందలి విషయాలను విశదపరిచారు.

రాజకీయ ఎదుగుదల చూడలేక ఆరోపణలు

విశాలాంధ్ర -తోటపల్లి గూడూరు : మండలంలోని కోదూరు పంచాయతీలో బుధవారం టిడిపి నేత వీరబోయిన గంగాధర్ తన సహచరులతో కలిసి విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా తాను నిరపరాధినని పత్రికలలో వచ్చిన కథనాలు అవాస్తవాలని స్పష్టం చేశారు. గతంలో సాగునీటి సంఘంలో నాలుగు సంవత్సరాలు అధ్యక్షుడిగా పని చేశానని ఎటువంటి ఆరోపణలు లేకుండా వివాదరహితంగా పనిచేశానని తెలిపారు. దీనిని తమ నాయకుడు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి మెచ్చుకోవ డం పనితనానికి నిదర్శనం అని తెలిపారు. మాజీ ఎంపీటీసీ శ్రీనివాసులు యాదవ్ మాట్లాడుతూ గత ప్రభుత్వాలు అభివృద్ధి మరిస్తే నేడు మేము అభివృద్ధి చేస్తుండడం చూసి ఓర్వలేక ఇటువంటి ఆరోపణలు చేస్తున్నారని ఖండించారు. ఈ మీడియా సమావేశంలో టిడిపి నేతలు ఆవుల మునిరత్నం,పోలంరెడ్డి ప్రభాకర్ రెడ్డి,సాగునీటి సంఘం అధ్యక్షులు పరంధామయ్య,పామంజి దొర బాబు, కుమారి శ్రీనివాసులు, కంజి సుధాకర్, భక్తాని రామాంజనేయులు,తమ్మిరెడ్డి రవి పంచాయతీ గ్రామాల రైతులు, స్థానిక నేతలు పాల్గొన్నారు.

టీడీపీ కార్యకర్త మృతి

-అంత్యక్రియలకు 10 వేలు ఆర్థిక సహాయం

విశాలాంధ్ర - రాపూరు : రాపూరు మండలం పంగిలి గ్రామానికి చెందిన టీ డీపీ సీనియర్ కార్యకర్త కోటి మృ తికి వెంకటగిరి నియోజకవర్గ ఎమ్మె ల్యే కురుగొండ్ల రామకృష్ణ ఆదేశాల మేరకు రాపూరు మండల టీడీపీ అధ్యక్షుడు దందోలు వెంకటేశ్వర్లు రెడ్డి, తిరుపతి పార్లమెంట్ అధికార ప్రతినిధి సువ్వల శివ రామకృష్ణ, టీడీపి తిరుపతి జిల్లా వాణిజ్య ప్రధాన కార్యదర్శి తిక్కమనేని ప్రసాద్ చౌదరి రాష్ట్ర ఎస్ఎస్ఎల్ ఆర్గ నైజర్ సెక్రెటరీ పచ్చి గళ్ళ రత్నయ్య సంతాపం తెలిపారు.కోటి మృతి విషయం తెలుసుకున్న టీడీపీ నాయకులు ఆయన ఇంటి వద్దకెళ్లి మృతదేహానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు.అండగా ఉంటా మని కుటుంబసభ్యులను ఓదార్చి, భరోసా ఇచ్చారు. కోటి కుటుంబ సభ్యులకు టి ఎన్ ప్రసాద్ నాయుడు అంత్యక్రియలకు పది వేలు ఆర్థిక సాయం అందజేశారు.

గర్భిణీలు వైద్య పరీక్షలు చేయించుకోవాలి

విశాలాంధ్ర-వలేటివారిపాలెం: గర్భిణీలు తప్పనిసరిగా వైద్య పరీక్షలు చేయించుకోవాలని, అదేవిధంగా క్రమం తప్పకుండా రక్తపరీక్షలు చేయించుకోవాలని ప్రభుత్వ ఆరోగ్య కేంద్రంలో అన్ని రకాల రక్త పరీక్షలు ఉచితంగా చేస్తున్నామని డాక్టర్ సిద్ద శివప్ప అన్నారు. బుధవారం ప్రధానమంత్రి సురక్షిత మాతృత్వ అభియాన్ పథకంపై గర్భిణీలకు అవగాహన కల్పించి వైద్య పరీక్షలు చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ సిద్ద శివప్ప మాట్లాడుతూ గర్భవతులు క్రమం తప్పకుండా రక్త పరీక్షలు చేయించుకుంటే రక్తహీనత వివిధ వ్యాధుల గురించి తెలుస్తుందని అన్నారు. ఈ పథకాలను గర్భవతులు సద్విని యోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సి హెచ్ ఓ శివరామయ్య, సూపర్వైజర్లు కెతూరా,పద్మ , గర్భవతులు పాల్గొన్నారు

జలదంకిలో సిఐటియు ఆధ్వర్యంలో నిరసన

విశాలాంధ్ర -జలదంకి: కార్మిక రైతుల సమస్యల పరిష్కారాలు కోరుతూ బుధవారం మండల కేంద్రమైన జలదంకి లో సార్వత్రిక సమ్మె నిర్వహించారు. నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలని,కార్మికులందరికీ కనీస వేతనం 26000 ఇవ్వాలని, వ్యవసా యాన్ని కాపాడాలని, రైతులు పండించిన పంటలకు మద్దతు ధరలు కల్పించాలని, ఉపాధి హామీ పథకాన్ని పటిష్టంగా అమలు చేయాలని, అంగన్వాడీ, ఆశా,భవన నిర్మాణ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా నాయకులు తాళ్లూరి మాల్యాద్రి,సిపిఎం నాయకులు రావి మాల్యాద్రి, గడ్డం మాల్యాద్రి,ఆంథోనీ బాబు, అంగన్వాడి కార్యకర్తలు,కార్మికులు కర్షకులు పాల్గొన్నారు.

రైతులు ఈకెవైసి చేయించు కోవాలి

విశాలాంధ్ర - రాపూరు : మండలంలోని సంక్రాంతిపల్లి, కంబాలపల్లి గ్రామలలో పోలం పిలుస్తుంది కార్యక్రమంలో వ్యవసాయ అధికారి సోముసుందరం రైతులతో రాపూరు మండల రైతులు ప్రభుత్వ అన్నదాత సుఖీభవ పథకం క్రింద అర్హు లు అయిన వారందరూ వెంటనే ఈకెవై సి చేయించుకోవాలన్నారు.

మాదిగ కార్పొరేషన్ చైర్మన్‌ను కలిసిన నాయకులు

విశాలాంధ్ర- వలేటివారిపాలెం: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాదిగ కార్పొరేషన్ చైర్మన్ మరియు తాడికొండ మాజీ శాసనసభ్యురాలు ఉండవల్లి శ్రీదేవి నెల్లూరు జిల్లా ఎస్సీ కార్పొరేషన్ కార్యాలయాన్ని విజిట్ చేయడానికి వెళ్తుండగా కావలి టోల్ గేట్ దగ్గర మర్యాదపూర్వకంగా కలిసిన ఎస్సీ సెల్ కందుకూరు నియోజకవర్గం అధ్యక్షుడు రాయపాటి శ్రీనివాసరావు వలేటివారిపాలెం మండలం తెలుగు యువత అధ్యక్షుడు బద్దిపూడి శిఖామణి . కందుకూరు నియోజకవర్గం ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు జెల్లీ ప్రతాప్ తెలుగుదేశం పార్టీ యువ నాయకులు ఉచ్చులూరి సుబ్బారావు. కరేటి ప్రభాకర్.. తదితరులు మర్యాద పూర్వకం గా కలిశారు

అంతర్జాతీయస్థాయిలో రెండు స్వర్ణాలు సాధించిన భవాని

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు : ఆదిత్య డిగ్రీ కళాశాలలో డిగ్రీ అభ్యసించిన మా విద్యార్థిని భవాని అంతర్జాతీయ స్థాయిలో రెండు స్వర్ణాలు సాధించింది అని ప్రిన్సిపల్ పుల్లయ్య తెలిపారు. సోమిరెడ్డి ఫౌండేషన్ ద్వారా ఆర్థిక సహాయంతో అంతర్జాతీయ స్థాయిలో జరిగిన పారా అథ్లెటిక్స్ గ్రాండ్ ప్రీ పోటీల్లో నెల్లూరు జిల్లా ముత్తుకూరు మండలానికి చెందిన వి.భవాని అద్భుత ప్రతిభ కనబరిచి రెండు స్వర్ణ పతకాలు సాధించి మన రాష్ట్రానికే కాదు దేశానికి గర్వకారణంగా నిలిచింది. ఈ సందర్భంగా సర్వేపల్లి శాసన సభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి భవానిని ప్రత్యేకంగా అభినందించారు. వికలాంగులు ఈ విధంగా ప్రపంచ స్థాయిలో ప్రతిభను చాటుకోవడం హర్షణీయం. భవాని భవిష్యత్తు కోసం అవసరమయ్యే సహాయాన్ని కూడా సోమిరెడ్డి ఫౌండేషన్ ద్వారా అందిస్తాం అని తెలిపారు.

ఉండవల్లి శ్రీదేవిని కలిసిన నాయకులు

విశాలాంధ్ర -కందుకూరు : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాదిగ కార్పొరేషన్ చైర్మన్ మరియు తాడికొండ మాజీ శాసనసభ్యురాలు ఉండవల్లి శ్రీదేవి బుధవారం నెల్లూరు జిల్లా ఎస్సీ కార్పొరేషన్ కార్యాలయాన్ని విజిట్ చేయడానికి వెళ్తుండగా మార్గమధ్యంలో సింగరాయకొండ వద్ద మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛం అందించిన నెల్లూరు పార్లమెంటు తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి గోచిపాతల మోషే, కందుకూరు నియోజకవర్గం క్రిస్టియన్ సెల్ అధ్యక్షులు రెబ్బవరపు మాల్యాద్రి, కందుకూరు నియోజకవర్గం ఎస్సీ సెల్ కార్యదర్శి దువ్వూరి రమేష్ చంద్ర, రేణమాల పోతురాజు, దావులూరి బెనర్జీ, పొనుగోటి రవి, రావినూతల సుమన్, రేణమాల సునీల్ , కొమ్ము నటరాజ్ కుమార్ తదితరులు ఉన్నారు.

శాఖల వారీగా ప్రణాళికల సిద్ధం చేసుకోవాలి

విశాలాంధ్ర- ముత్తుకూరు: మండలంలో నీ పంచాయతీలలో ఆయా శాఖల వారీగా అభివృద్ధి ప్రణాళికలు సిద్ధం చేసుకోవాల్సిన అవసరం ఉంటుందని ఎంపీడీవో నాగమణి తెలిపారు. బుధవారం మనలోని అన్ని పంచాయతీ పరిధిలోని వివిధ శాఖల కార్యదర్శుల ముత్తుకూరు మండల పరిషత్ కార్యాలయంలో శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా పంచాయతీలలో ఏ శాఖలో ఉంటాయి ఒక్కొక్క శాఖ నిర్వహించాల్సిన బాధ్యతలు ఏమిటి అందుకు ఆయా శాఖలు ఎలాంటి ప్రణాళిక సిద్ధం చేసుకోవాలి, అలాగే నిధుల సమీకరణ ఎలా చేసుకోవాలి అనే అంశాలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా శిక్షణ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు, వెల్ఫేర్ అసిస్టెంట్లు, వ్యవసాయ అధికారి జ్యోత్స్నా రాణి, వివిధ శాఖల ఇంజనీర్లు తదితరులు పాల్గొన్నారు.

నేడు సిపిఐ రామకృష్ణ

కరేడు రైతులతో ముఖాముఖి కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

జిల్లా సిపిఐ సహాయ కార్యదర్శి పి.మాలకొండయ్య

విశాలాంధ్ర -కందుకూరు : సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ కే. రామకృష్ణ కరేడు గ్రామంలో నేడు గురువారం రైతులతో ముఖాముఖి కార్యక్రమం నిర్వహింస్తారని సిపిఐ నెల్లూరు జిల్లా సహాయ కార్యదర్శి పి. మాలకొండయ్య ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం రైతుల అభిప్రాయాన్ని పరిగణలోకి తీసుకోకుండా ఇండో సోలార్ కంపెనీ పేరుతోటి సుమారు మూడు పంటలు పండే సారవంతమైన భూములు 8 వేల 500 ఎకరాల భూమిని బలవంతంగా భూసేకరణ చేయటాన్ని వ్యతిరేకిస్తూ, అమాయక రైతులపై పెట్టిన నాన్ బెయిల బుల్ కేసులను ఖండిస్తూ, భవిష్యత్తు పోరాటాన్ని నిర్ణయించుటకు రైతులతో ముఖాముఖి కార్యక్రమాన్ని నిర్వహించబోతున్నారు. ఈ కార్యక్రమానికి కందుకూరులోని యువజన, రైతు, వ్యవసాయ కార్మిక సంఘ నాయకులు, సిపిఐ శ్రేణులు, గురువారం మధ్యాహ్నం ఒంటి గంటకు కందుకూరు సిపిఐ పార్టీ కార్యాలయానికి చేరుకోగలరని మాలకొండయ్య తెలిపారు. అనంతరం పార్టీ కార్యాలయం నుంచి కరేడు గ్రామం వరకు బైక్ ర్యాలీ నిర్వహించబడునని తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతులు, వ్యవసాయ కూలీలు, యువజనులు, సిపిఐ శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తెలిపారు.

అంగన్వాడీల ర్యాలీ

విశాలాంధ్ర - మనుబోలు : మండల కేంద్రమైన మనుబోల్లో సిపిఎం మద్దతుతో బుధవారం సార్వత్రిక సమ్మెలో అంగన్వాడీలు పాల్గొని ర్యాలీ చేశారు. రాజశేఖర్ రెడ్డి విగ్రహం వద్ద నుండి పిడూరు రోడ్డు వరకు ర్యాలీ నిర్వహించి అనంతరం మానవహారం చేశారు. ఈ సందర్భంగా దేవదానం మీడియాతో మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అంగన్వాడీలకు 26,000 జీతం పెంచాలని కోరారు. పని భారం తగ్గించాలని లేబర్ కొడ్స్ రద్దు చేయాలని అదేవిదంగా రైతులకు మద్దతు ధర కల్పించాలని డిమాండ్ చేశారు. దేశవ్యాప్తంగా కోట్లాది మంది కార్మికులు పాల్గొన్నారని అన్నారు. అంగన్వాడీ కార్యకర్తలు మాట్లాడుతూ గతంలో తమకు ఇచ్చిన హామీలను ప్రభుత్వాలు నిలబెట్టుకోవాలని సూచించారు. రిటైర్మెంట్ బెనిఫిట్స్ కల్పించాలని కోరారు. తమకు ఫోన్లను ఇచ్చారని అవి ఫేస్ యాప్ జరగడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. అంగన్వాడీల ను ప్రభుత్వాలు పూర్తి స్థాయిలో ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో అది శేషయ్య, సిహెచ్ విజయ, సంపూర్ణ, ఏ విజయ ,సుగుణ, మాధవి,మండల వ్యాప్తంగా అంగన్వాడీలు తదితరులు పాల్గొన్నారు.

ఇంటూరికి మాదాల స్వదేశాగమన శుభాకాంక్షలు

విశాలాంధ్ర -కందుకూరు : ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు కి సీనియర్ తెదేపా నాయకులు మాదాల మాల్యాద్రి, పువ్వాడి నర్సింగరావు బుధవారం ఉదయం ఎమ్మెల్యే నివాసానికి వెళ్లి పుష్పగుచ్చాలు అందజేసి స్వదేశాగమన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మాదాల మాల్యాద్రి మాట్లాడుతూ గురువారం గురుపూర్ణిమ పర్వదినం సందర్భంగా కందుకూరు కోవూరు రోడ్లో ఉన్న శ్రీ శిరిడి సాయిబాబా వారి దేవాలయంలో విశేషంగా అన్న ప్రసాద వితరణ జరుగుతుందని, ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావుపాల్గొని బాబా కరుణా కటాక్ష వీక్షణాలకు పాత్రులు కావాలని విన్నవించారు.

సత్యాన్వేషణ యోగాలయం ప్రారంభం

విశాలాంధ్ర-కావలి: కావలి పట్టణ నందు వాసవి కన్యకా పరమేశ్వరిఆలయ ప్రాంగణం లో యర్రంశెట్టి గోపాల్ రెడ్డి గురువు ఆశీస్సులతో గురువారం ఉదయం ఆరుగంటలకు యోగా కేంద్రం ప్రారంభోత్సవం జరుగును ఈ ప్రారంభోత్సవం నకు ముఖ్య అతిథిగా కావలి శాసనసభ్యులు దగుమాటి వెంకట కృష్ణారెడ్డి పాల్గొంటారు.

జైళ్ల ఆడిట్ కమిటీ చైర్మన్‌గా

ఇండ్ల శ్రీనివాస్ నియామకంపై హర్షం

విశాలాంధ్ర-కావలి: జాతీయ స్థాయిలో జైళ్ళ ఆడిట్ కమిటీ చైర్మన్‌గా ఆంధ్రప్రదేశ్ జైళ్ల శాఖ ఇన్స్పెక్టర్ జనరల్ ఇండ్ల శ్రీనివాసులు ను కేంద్ర ప్రభుత్వం నియమించడంపై కావలి లోక్ అదాలత్ సభ్యులు మరియు నెల్లూరు సెంట్రల్ జైలు సోషల్ ఇంక్యుబేషన్ కమిటీ సభ్యులు ఎం మాలకొండ రెడ్డి ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు ఆంధ్రప్రదేశ్ జైలు శాఖ ఇన్స్పెక్టర్ జనరల్ గా పనిచేస్తున్న ఇండ్ల శ్రీనివాస్ కావలి నివాసి జైళ్ళ శాఖకు అంకితభావంతో సేవలందిస్తూ సమర్థవంతమైన అధికారిగా పనిచేసి జాతీయ స్థాయిలో జైల్లో ఆడిట్ కమిటీ చైర్మన్గా కేంద్రం నియమించడం వారి యొక్క నిజాయితీ నిబద్ధత సమర్థవంతమైన అధికారిగా పనిచేయడం వలన కేంద్ర ప్రభుత్వం నియమించడంపై ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ఈ అవకాశం ఇచ్చినదని తెలిపారు. వారు దేశంలో 25 రాష్ట్రాల్లో కేంద్ర కారాగరాలతో పాటు జిల్లా మరియు సబ్ జైళ్లను ఈ కమిటీ సందర్శించి నివేదిక రూపొందించి కేంద్ర ప్రభుత్వానికి అందజేస్తుంది కావలి కి చెందిన ఇండ్ల శ్రీనివాస్ జాతీయస్థాయిలో జైల్లో ఆడిట్ కమిటీ చైర్మన్గా నియమించడం కావలికి మంచి గుర్తింపు వచ్చిందని తెలిపారు

మెగాపీటీమ్ స్ఫూర్తితో కళాశాలకు విరాళం

విశాలాంధ్ర- బిట్రగుంట : తల్లికి వందనం నిధులను నేరుగా తల్లుల ఖాతాలకు అందించిన ప్రభుత్వం మెగా తల్లితండ్రులు టీచర్స్ మీటింగ్స్ నిర్వహణకు ఆదేశించినది. విద్యార్థుల చదువులకు ప్రోత్సాహం అందించాలనే కార్యక్రమంలో భాగంగా దాతలు ముందుకు వస్తున్నారు. ప్రభుత్వ జూనియర్స్ కళాశాల, బిట్రగుంటకు అదేగ్రామానికి చెందిన దాత ˇపరిమి సీతారామయ్య తన తల్లి పరిమి కనక దుర్గాంబ జ్ఞాపకార్థం 25ప్లాస్టిక్ కుర్చీలు,యూనివర్సల్ పబ్లిక్ అడ్రస్సింగ్ సౌండ్ సిస్టం, వివిధ క్రీడాలకు సంబందించిన క్రీడాపరికరాలతోపాటు వాలీ బాల్, బాల్ బాడ్మింటన్,టెన్నికోయిట్, షటిల్ కోర్టులను కూడా ఏర్పాటు చేసారు.గత సంవత్సరంవలె విద్యార్థులు క్రీడాంశాలలో కూడా పరీక్షలు నిర్వహించి స్టేట్,నేషనల్ కు ఎంపిక కావాలని ఆకాక్షించారు. విద్యార్థులచదువులకుమరింత ప్రోత్సాహం అందిస్తానని, కళాశాల వినియోగించుకోవాలని కోరారు. కార్యక్రమంలోకళాశాల ప్రిన్సిపాల్ డా. జి. శ్రీనివాసరావు, దాతప రిమిసీతారామయ్య ,ఇంచార్జి పీడీ సుదీష్ణకుమార్, కోవూరుపల్లి పీహెచ్సి డాక్టర్ రామ కృష్ణ ,పీహెచ్.సిసిబ్బంది పాల్గొన్నారు.